# ఇదే న్యాయం

## రాజ్యలక్ష్మి కొలాస్కర్

'ట్రింగ్... ట్రింగ్' కాలింగ్ బెల్ మ్రోగింది.

ఆ చప్పుడు కోసమే ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురుచూస్తున్న మాధవి పరుగున వెళ్ళి తలుపు తీసింది.

"ఏమిటోయ్ ముఖారవిందం అంత కళకళలాడుతోంది? ఏమిటి విశేషం!" తలుపులు వేసి భార్యని దగ్గరికి తీసుకున్నాడు కిశోర్.

"విశేషమే! ముందు మీరు బట్టలు మార్చుకుని రండి. టిఫిన్ తినేటప్పుడు చెప్తాను" ఊరించింది మాధవి.

"సస్పెన్స్ కూడానా! త్వరగా చెప్పవోయ్"

బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి ఇన్‌లాండ్ లెటరు తీసుకొచ్చింది. "మా అమ్మ వుత్తరం! మధ్యాహ్నమే వచ్చింది చదవండి"

"ఏం వ్రాసిందో నువు చెప్పరాదూ!

"ఉత్తరం చదవటానిక్కూడా బద్ధకమేనా చదవండి" తప్పదన్నట్లు ఉత్తరం విప్పాడు కిశోర్.

చి.సౌ. మధుని,

అమ్మ దీవించి వ్రాయునది మేమంతా క్షేమం. నువు పాప అల్లుడుగారు కులాసాగా వున్నారని తలుస్తాను.

అసలు విషయం! అనుకోనట్లుగా పాపకి ఆయా దొరికింది. మన పాలేరు వెంకన్న రెండో పెళ్ళి చేసుకున్న విషయం నీకు తెలుసుకదా! అతను ఒక నెలరోజుల క్రిందట ఎద్దు పొడిచి చచ్చిపోయాడు. ఆ అమ్మాయికి దాదాపు పాతిక సంవత్సరాలుండవచ్చు. పుట్టింటి వైపు నుంచి అన్న తప్ప ఎవరూ లేరు. అతను కూడా బాధ్యత వదిలించుకోవటానికే ఈ పెళ్ళి చేసి చేతులు దులుపుకున్నాడు. ఇప్పుడు మళ్ళీ చేరదీయటాన్కి ఏ మాత్రం ఇష్టపడటం లేదు. మరిది దయ తల్చినట్లు నటించి ఇంట్లో పెట్టుకుని బలవంతం చేయబోయాడట. ఈ అమ్మాయి తప్పేమీ లేకపోయినా కోడలు జుట్టుపట్టుకుని బయటకీడ్చేసిందట. మన ఇంటికి ఏడుస్తూ వచ్చింది. ఏ పనైనా చేస్తాను చూపించండి అని కాళ్ళు పట్టుకుంది. మా అమ్మాయి గారింట్లో పని చేస్తావా అంతే సంతోషంగా ఒప్పుకుంది. పిల్లల్ని చూసుకోవటం కూడా బాగా తెలుసట అన్న పిల్లల్ని దాదాపు తన చేతులమీదే పెంచానంది. వంట కూడా చేయించుకోవచ్చు, మీకు అన్ని విధాలా అనుకూలంగ వుంటుంది.

వయసులో వున్న అమ్మాయి కదా అని ముందు సంకోచించాము. కాని ఎంత వెదికినా మనుషులు దొరకటం లేదు. ఎంత డబ్బిస్తామన్నా హైదరాబాద్‌లో వుండాలంటే బాబోయ్ అంటున్నారు. నీకు ఉద్యోగంలో జాయినవటానికిచ్చిన గడువు కూడా అయిపోతోంది కదా! అయినా అల్లుడు గారు శ్రీ రామచంద్రమూర్తిలాంటి మనిషి అని సమాధానపడ్డాము. ఏ సంగతి ఆలోచించుకుని వెంటనే ఉత్తరం వ్రాయండి. నువ్వద్దంటే వేరే ఏదైనా దారి చూపించాలి. కావాలంటే ఆ అమ్మాయిని తీసుకుని నేనో నాన్నగారో వస్తాము. ప్రస్తుతానికి మన యింట్లోనే వుంది.

పాపకి ముద్దులు.

ఇట్లు,
మీ శ్రేయోభిలాషి
అమ్మ

కిశోర్ లెటర్ చదవటం పూర్తిచేయగానే ఆత్రంగా అడిగింది మాధవి. "ఏమంటారు?"

"నీ సమస్య తీరిపోయిందన్నమాట తెగ వర్రీ పడిపోయావు కదూ! చాలా సంతోషం మధూ! ఓ తీపి ముద్దిలా పారేసి వెంటనే జవాబు వ్రాసెయ్యి. ఆవిడ వచ్చి రెండు మూడు రోజులు అలవాటుపడ్డాక నువు జాయినయిపోవచ్చు.

లెటరు వ్రాయటాన్కి ఉత్సాహంగ పరుగెత్తింది మాధవి.

**ఒక నెల రోజులయ్యేసరికి గౌరి ఇంట్లో వ్యక్తిలాగా కలిసిపోయింది. మాధవికి గౌరి అన్ని విధాలా నచ్చింది గౌరికి తిండి పిచ్చి కాస్త ఎక్కువ. మాధవి పాతబడగానే వస్తువులు కొంచెం సంగ్రహించటం ప్రారంభించింది.**

మాధవికి గౌరిని చూడగానే ఎందుకో చాలా మంచి భావం ఏర్పడింది. చామనఛాయలో ఆరోగ్యంగా వుంది. ఒత్తైన జుట్టుని గట్టిగా జడవేసుకుంది. నేతచీర భుజాల చుట్టూ కప్పుకుని బెరుకుగా సంకోచంగా లోనికి నడుస్తున్న గౌరి మీద జాలి వేసింది. ఆదరంగా మాట్లాడుతూ రెండురోజుల్లో ఆమె సంకోచం పోగొట్టింది. మాధవి తల్లి నాలుగురోజులుండి పొలం పన్లు జరుగుతున్నాయని వెళ్లిపోయింది. మరో రెండురోజులకి మాధవి ఉద్యోగంలో జాయినయింది.

ఆ రోజు రాత్రి మాధవి కిశోర్‌ని అడిగింది — "ఏమండి ఎలా వుంది గౌరి? మీరేమైనా అబ్జర్వ్ చేశారా? మీకు నచ్చిందా?"

"పిచ్చి మధు! నాకు నచ్చాల్సిన పనేమిటి? మన పాపని ప్రేమగా చూసుకుని నీకు సాయంగా వుంటే అంతే చాలు. నీకు నచ్చితే నాకు నచ్చినట్లే. నేనసలు ఇంతవరకూ ఆవిడ్ని సరిగా చూడనే లేదు.

"మనిషి చాలా మంచిదిలావుందండీ? పాపం! ఇంత చిన్న వయసులో ఇన్ని బాధలు అనుభవాలు ఒకళ్ళ పంచన బతుకు వెళ్ళదీయాల్సి రావటం. ఏమిటి? మనిషికీ మనిషికీ మధ్య ఇంత తేడా!"

"మరీ అంత జాలిపడిపోకు అంతకంటే దయనీయమయిన స్థితిలో అనేక లక్షలమంది బతుకుతున్నారు. ఒక్క మాట మధూ కొత్తలో అందరూ మంచిగానే కన్పిస్తారు. అవకాశం వస్తే ఎవరెలా మారతారో చెప్పలేము. మరీ పిచ్చిగా నమ్మెయ్యకు. జాగ్రత్తగా వుండటం ఎప్పుడూ మంచిది"

"మీకు మరీ చాదస్తం. ఎవర్నీ నమ్మకుండా అనుక్షణం అనుమానంతో బ్రతకటం నరకం. అవునా? కాదా?"

"అవును కానీ ఒక్క విషయంలో మాత్రం చాలా ఇబ్బందిగా వుందోయ్?"

"ఏమిటో అది?"

"ఇదివరకైతే ఎప్పుడు మనసైతే అప్పుడు దేవిగారి అద్దాల చెక్కిళ్ళు, తియ్యటి పెదవులు అందుబాటులో వుండేవి. ఇప్పుడేమో రాణిగారు పడకగదిలోకి వేంచేసేవరకు పడిగాపులు పడాల్సి వస్తోంది. ఇదేం బాగాలేదునాకు

"బాగా అయ్యింది. నాకు మాత్రం చాలా హాయిగా వుంది. ఇంట్లో వున్నంతసేపూ నన్ను ఏ పనీ చేసుకోనివకుండా విసిగించేవారు. ప్రాణం సుఖపడుతోంది "చిలిపిగా కవ్వించింది. అలాగా! నీ పనిచెప్తా నుండు" మాధవి ఉక్కిరిబిక్కిరైపోయింది. అలసిన శరీరంతో ఆనందం నిండిన మనసుతో కిశోర్‌చేతుల్లో అందమైన కలల్లోకి జారుకుంది మాధవి.

* * *


రోజులు సాఫీగా గడిచిపోతున్నాయి మాధవికి. గౌరి ఒళ్ళుదాచుకోకుండా మాధవికి సహాయపడుతుంది. బుల్లిపాప తల్లితండ్రుల్ని గుర్తించినట్లే గౌరిని గుర్తించి చూసి నోటినిండా నవ్వుతుంటే మాధవికి మహదానందంగా వుండేది. సాయంత్రం ఆఫీసు నుంచి వ

చ్చేసరికి గౌరి టీ చేసి వుంచుతుంది. భార్యాభర్తలిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ పాపతో ఆడుకుంటూ టీ తీసుకుంటుంటే గౌరి వంటచేస్తుంది. రాత్రి భోంచేశాక గౌరితో కాస్సేపు కబుర్లు చెప్తుంది మాధవి. ఆరోజు పాప ప్రతి కేరింత కదలిక మాధవికి వర్ణించి చెప్పేది.

గౌరికి నెమ్మదిగానయినా చదవటం వచ్చు. పాప నిద్రపోతున్నప్పుడు కాలక్షేపంగా వుంటుందని మాధవి గౌరి కోసం చందమామ బాలమిత్రలాంటి పిల్లల కథల పుస్తకాలు తెప్పిచ్చేది.

ఒకనెల రోజులయ్యేసరికి గౌరి ఇంట్లో వ్యక్తిలాగా కలిసిపోయింది. మాధవికి గౌరి అన్నివిధాలా నచ్చింది ఒక్క విషయంలో తప్ప. గౌరికి తిండిపిచ్చి కాస్త ఎక్కువ. మాధవి కాస్త పాతబడగానే నెమ్మదిగా తినే వస్తువులు కొంచెం కొంచెం సంగ్రహించటం ప్రారంభించింది. ఇది మాధవి దృష్టిలోకి రావడానికి చాలాకాలం పట్టింది.

ఒకరోజు కిశోర్ స్వీట్స్ తీసుకొచ్చాడు. అందరూ తినగా మిగిలినవి ఫ్రిజ్‌లో పెట్టింది మాధవి. మర్నాడు తీసి చూసేసరికి సగం కూడా లేవు. మాధవి వెంటనే గౌరిని పిల్చి అడిగింది. "గౌరీ! స్వీట్స్ తీసుకున్నావా!"



"నేనా... అహ...హ లేదమ్మా! ఇందాక పక్కింట్లో పిల్లలు పాపతో ఆడుకోవటానికి వస్తే పెట్టాను"

గౌరి అబద్ధం ఆడినా ఆమె గొంతులో తడబాటు మాధవికి నిజం చెప్పింది. అయినా ఎలా నిలదీయాలో తోచక వూరుకుంది.

మరో రెండు రోజుల తరువాత మాధవి మంచినీళ్లు తీసుకుందామని ఫ్రిజ్ తెరిచింది. వెంటనే ఆమె దృష్టి పాలగిన్నెమీదకి పోయింది. పాలు చాలా తక్కువ వున్నాయి. కూర కోస్తున్న గౌరి దగ్గరకెళ్లింది. "గౌరీ! పాలెందుకంత తక్కువగా వున్నాయి? ప్రొద్దున్న మామూలుగానే వచ్చాయి కదా!"

గౌరి వులిక్కిపడింది. బెండకాయ బదులు వేలు తెగింది. గాయం నుంచి వచ్చే రక్తాన్ని ముఖంలో కలవరాన్ననుణుచుకోవటాన్కి ప్రయత్నిస్తూ చెప్పింది. పాలు సల్లారేక ఫ్రిజ్జిలో పెట్టటం మరసినానమ్మా! పిల్లొచ్చి తాగేసినాది"

"మాధవి గొంతు పదునుగా వుంది. "గౌరీ! మేం ఈ ఇంట్లోకి వచ్చి అయిదేళ్లవుతోంది. ఈ అయిదేళ్లలోనూ పిల్లి వంటింట్లోకి రావడం ఇదే మొదటిసారి తెలుసా! నువ్వు కొంచెం జాగర్తగా వుంటే మంచిది!

ఆ రాత్రి కిశోర్‌తో చెప్పింది మాధవి. చివరికి బాధగా అంది "ఎంతో మంచిది అనుకొని సంతోషపడుతుంటే ఇలా మొదలెట్టిందేవిటండీ! గట్టిగా ఏమైనా అంటే ఆ కోపం పాపమీద చూపిస్తుందేమో నని భయం. ఈ అలవాటు మాన్పించకపోతే కష్టం. కాలం జరిగే కొద్దీ ఇది తినే వస్తువులతోనే ఆగిపోదు.

నేను ముందే చెప్పలేదూ నీకూ! నమ్మి నెత్తినెక్కించుకున్నావు. ఇలాంటి వాళ్లని ఎంత కఠినంగా చూస్తే అంత మంచిది. నీకు అనుమానం వచ్చినట్లు స్పష్టంచేశావు కదా! ఇంక అలా చెయ్యదేమోలే!"

అశోక్ ఊహ నిజం కాలేదు. మర్నాడు భార్యాభర్తలిద్దరికీ టీ ఒక గుక్క తాగ్గానే కడుపులో తిప్పినట్టయింది.

మాధవి కోపంగా అంది "నిన్న నేను అన్న మాటలకి పౌరుషమొచ్చి ఇలా తగలేసింది కాబోలు. ఆ టీ అలా పుంచెయ్యండి నేను మళ్లీ చేస్తాను."

పాలగిన్నె తీసేసరికి మాధవికి గౌరి అతితెలివికి ఆశ్చర్యపడాలో కోప్పడాలో తెలియలేదు. గిన్నె టేబుల్ మీద పెట్టి గౌరిని పిల్చింది. చేతులు తుడుచుకుంటూ వచ్చింది గౌరి.

"గౌరీ! చాలా తెలివయిన దాన్ననుకుంటున్నావు కదూ! పాలు తరిగితే నాకు అనుమానమొస్తుందని తాగినన్ని తాగేసి అన్ని నీళ్లు కలిపేశావు. ఎందుకిలా చేస్తున్నావు గౌరీ! నీకు నేనేమైనా తక్కువచేస్తున్నానా?

గౌరి మౌనమే సమాధానం.

గౌరీ! ఏదైనా భరించగలం గాని చేతివాటం వున్న మనిషిని ఇంట్లో పెట్టుకోవటం చాలా కష్టం. నిన్ను నమ్మి ఇల్లాంతా నీ మీద వదిలేసి వెళ్తుంటే ఇలా చెయ్యటాన్కి నీకు సిగ్గనిపించటం లేదూ. ప్రతివస్తువూ దాచుకొని తాళాలు వేసుకోవటం నావల్లకాదు. నీవు ఇలాంటి పన్లు మానుకోకపోతే నిన్ను వెంటనే వూరు పంపించేస్తాను. లీవు పెట్టైనా ఇంకో మనిషిని వెతుక్కుంటాను."

గౌరి భయంగా అంది "ఇంక సెయ్యనమ్మా! నన్ను పంపించవద్దు"

"ఆ రోజు తరువాత మళ్లీ అలాంటివేం చెయ్యలేదు గౌరి. ఒక పదిహేను రోజులు గమనించి తేలిగ్గా వూపిరి తీసుకుంది మాధవి.

* * *

ఆరోజు ఆదివారం. భోజనం చేసి కిశోర్ పాపతో నిద్రపోతున్నాడు. మాధవి తలంటుకున్న జుట్టుని ఆరబెట్టుకుంటూ పుస్తకం చదువుకుంటోంది. గౌరి మెల్లగా మాధవి దగ్గరకి వచ్చింది.

"అమ్మా! కాస్సేపు బయట వాకిట్లో కూర్చుందాం వస్తారా?" మాధవికి గౌరి వాలకం వింతగా తోచింది. లేచి గౌరితో వెళ్లి గన్నేరు చెట్టుకింద కూర్చుంది.

"ఏంటి? చెప్పు"

గౌరి భయం భయంగా అంది "అమ్మా బాబుగారు ఏదోలాగా సేత్తుండారమ్మా"

"అంటే"

'అంటే... అంటే... ఊ... రోజూ పొద్దుటే మీరు స్నానానికెళ్లినప్పుడు వంటగదిలోకి వచ్చి ఏటేటో అంటారమ్మా. మంచినీళ్లిమ్మని, ఇస్తుంటే యేళ్లు తకాబోతారు. పాపని నాసేతుల్లోంచి తీస్కునేటప్పుడూ అంతే! నిన్న ప్రొద్దున్న వంటింటిలోకి వచ్చి నా చెయ్యటుట్టుకున్నాడు. నాకేటో భయంగా వున్నాది. మీ సెవినేత్తే మంచిదని!"

"గౌరీ నీకేం కావాలి?" మాధవి గొంతు తీక్షణంగా వుంది.

గౌరి గుడ్లప్పగించి చూసింది.

"ఒంటిమీద స్పృహవుండే మాట్లాడుతున్నావా? నువ్వొచ్చి అయిదు నెల్లు కాలేదు. అయ్యగారి గురించి నాకు చెప్పబోతావా? ఆయనతో పెళ్లయి నాకు అయిదేళ్లపైనయింది. ఆయన గురించి నాకు బాగా తెలుసు. ఇంకెప్పుడూ ఇలాంటి వెధవవాగుడు వాగొద్దు. అయినా ఆయన కావాలనుకుంటే నీ కంటే అందగత్తెలు దొరకకనా నీ వెనక పడటం? గౌరీ! ఏదైనా కావాలంటే సూటిగా చెప్పు. అంతేగాని ఇలా బెదిరించి తీస్కోవాలని చూడకు"

తెల్లబోయిచూస్తున్న గౌరిని వదిలేసి లోనికెళ్లిపోయింది. పాపమీద చెయ్యి వేసుకుని నిర్మలంగా నిద్రపోతున్న కిశోరు చెంతకెళ్లి కూర్చుంది. అమాయకంగా వున్న అతని ముఖాన్ని చూస్తుంటే గౌరి మీద మాధవికి మొట్టమొదటిసారిగా అసహ్యం కలిగింది. ఆరోజునుంచీ కొంచెం ముభావంగా వుండనారంభించింది. ఆఫీసులో కొలీగ్స్‌కి, స్నేహితులకి, తెలిసిన వాళ్లకి పాపకోసం ఆయాని చూడమని చెప్పింది. కిశోర్‌కి ఇదేం చెప్పలేదు. అతని మనసుగాయపడ్తుందేమోనని.

* * *

ఆ రోజు మామూలుగా ప్రొద్దున్న తొమ్మిదిన్నరకి ఆఫీసుకి బయలుదేరింది మాధవి. బస్సుదిగి రిక్షా ఎక్కింది. హైదరాబాదు రిక్షాలని వర్ణించటానికి మాటలు చాలవు. బ్రేకులుండవు. బెల్లుండదు. రిక్షావాడికి ట్రాఫిక్ సెన్స్ అసలే వుండదు. రిక్షా ఎక్కిన దగ్గర్నుంచి



పని


ఫోటోని గోడకు కొట్టే ప్రయత్నంలో వున్నాడు సుబ్బారావు. అది చూసిన సుబ్బారావు భార్య—

"నేను అర్జంటుగా బయటకెళుతున్నాను. సుత్తి ఆ డ్రాయర్లో వుంది, మేకులు కప్‌బోర్డ్‌లో వున్నాయి. మందులు అయొడిన్ కిటికీలో వున్నాయి గుర్తుంచుకోండి" అని చెప్పి బయటకు వెళ్లిపోయింది.

—రామకృష్ణ కిశోర్
(విజయవాడ)

ఉపాయం

చక్రవర్తి





**ఓపిక**

"ఏరా సోము. చదువు మానేసి ఏ పని లేకుండా సోమరిపోతులా తిరుగుతున్నావ్. ఏదయినా రాజకీయ పార్టీలో చేరకూడదూ. పేరుతోపాటు నాలుగుడబ్బులు కూడా గిట్టుబాటవుతాయి" అన్నాడు తండ్రి పరంధామం కొడుకుతో.

"రోజుకో పార్టీమారే ఓపిక నాకు లేదు నాన్నా" నీరసంగా చెప్పాడు సోము.

—రామకృష్ణకిషోర్(విజయవాడ)

దిగేవరకు మాధవి గుండె గొంతులోనే వుంటుంది. నిమిషానికొకసారి రిక్షావాడ్ని హెచ్చరిస్తుంటుంది "నెమ్మదిగా పోనీ" అంటూ.

మాధవి అనుకున్నంతా అవనే అయింది. వెనకనుంచి వినపడ్తున్న హారను ఏమాత్రం పట్టించుకోకుండా జోరుగా వెళ్తున్న రిక్షా కుడిచక్రాన్ని గుద్దుకుంటూ కీచుమని శబ్దంతో కారు ఆగింది. ఆవిసురుకి రిక్షాలోంచి కిందపడింది మాధవి. వెంటనే జనం మూగసాగారు. కారు నడుపుతున్నాయన రిక్షావాణ్ణి కేకలేసి గబగబ మాధవి దగ్గరకి వచ్చాడు అప్పటికే మాధవి లేచి కూర్చుని బాగ్‌లోంచి పడిన వస్తువుల్ని తీయబోతోంది. అదృష్టవశాత్తూ పెద్ద దెబ్బలేమీ తగల్లేదు. చేతులు కొద్దిగా కొట్టుకుపోయాయి. నుదుటిమీద చిన్న గాయమయింది. మాధవి వద్దంటున్నా వినకుండా కారు ఆసామీ ఆమెను దగ్గర్లో నర్సింగ్‌హోమ్‌కి తీసుకెళ్లి, గాయంకి డ్రెస్ చేయించాడు. —ఆయనకి థ్యాంక్స్ చెప్పుకుని ఆటోలో ఇంటికి చేరుకుంది మాధవి.

మెల్లగా మెట్లెక్కి తలుపు తట్టబోయిన మాధవి చెయ్యి గబుక్కున ఆగిపోయింది. లోనుంచి కిశోర్ గొంతు. ఎన్నో ఆదివారాల క్రిందట గౌరి గన్నేరు చెట్టు కింద చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. మనసు కీడు శంకిస్తుంటే నిశ్శబ్దంగా చెవి తలుపుకానించి వినసాగింది.

"గొప్ప చిక్కే తెచ్చి పెట్టావు నా ప్రాణానికి! ఇప్పుడేం చెయ్యాలి!" కిశోర్ గొంతులో విసుగు.

"రెండ్రూపాయల భాగ్యానికి నన్ను బయిపిచ్చి పైబడ్డప్పుడు ఇలాటి సిక్కులొత్తాయని తెల్లేదా బాబూ."

"అనవసరంగా వాగకు కాస్త చనువిస్తే నెత్తికెక్కుతారు వెధవజాతి" కిశోర్ గొంతులో కోపం!

"అవును బాబూ! ఎదవ జాతే! పక్కలో కొచ్చేటప్పుడు ఘ్రాతం జాతులు నీతులు హోదాలూ ఏవీ గ్యాపకం రావు"

"నోరు మూసుకుని చెప్పేది వింటావా? ఎలాగోలాగ కడుపు తీయించుకోవాలి నువ్వు. ఏదో ఒక రోజు రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో కడుపులో నెప్పనో ఇంకేదైనా చెప్పి ఏడవటం మొదలెట్టు అంతర్రాత్రప్పుడు మధు నీతో రావడాన్కి వీలుండదు. నేనే తీస్కెళ్ళాలి. ఏదో నర్సింగ్‌హోమ్‌కి తీస్కెళ్లి పని పూర్తిచేయిస్తాను. సరేనా?"

మాధవికి తల దిమ్మెక్కిపోయింది. అనుకోని యాక్సిడెంట్ వల్ల తగిలిన షాక్ అంతకి కొన్నివేల రెట్లు బలంతో తగిలిన ఈ షాక్ అయోమయంగా అయిపోయింది. కళ్లు చీకట్లు కమ్ముతుంటే తలుపుదగ్గరే కూలబడిపోయింది. రెండు నిమిషాలకి తలుపులు తీసి బయటికి రాబోతున్న కిశోర్ కాళ్లదగ్గర ఒరిగిపోయింది.

పది నిమిషాలకి కళ్లు తెరిచిన మాధవిని ఆత్రుతగా అడిగాడు కిశోర్ "ఏమయింది మధూ? ఆ దెబ్బలేమిటి?"

చేతిలో మాల్టోవాగ్లాసుతో మంచానికి మధు ప్రక్కగా నిల్చుని వుంది గౌరి.

"ఏం లేదు చిన్న యాక్సిడెంట్. ఇంటికొచ్చేసరికి కళ్లు తిరిగాయి. ఇప్పుడు బానే వుంది. మీరేమిటి ఆఫీసుకు వెళ్లలేదు?"

"వెళ్లాను కాని పర్సు ఇంటిదగ్గరే మర్చిపోయాను. తీసుకుందామని తిరిగి వచ్చేసరికి నువ్విలా! ముందీపాలు తాగు" గౌరి చేతినుంచి గ్లాసు తీసుకుని మాధవిని పైకిలేపి నోటికి అందించాడు.

మాధవికి అతని చేతితో అందించిన పాలు తాగాలన్పించలేదు. అయినా వాదించే ఓపిక లేక మెల్లగా తాగేసి కళ్లు మూసుకుని పడుకుంది. విశ్రాంతి తీసుకోమని చెప్పి కిశోర్ వెళ్లిపోయాడు.

మాధవి మనసులోని సంక్షోభం వర్ణనాతీతం. ఎందుకిలా చేశాడు కిశోర్! తనలో ఏమైనా లోపముందా? ఈ అయిదేళ్లలో ఎన్నడూ సీరియస్‌గా పోట్లాడి రాద్ధాంతం చెయ్యలేదు తను. అతను ఏ విధంగా కోరితే ఆ విధంగా నడుచుకొంది. అమెరికన్ జార్జెట్ చీరలు కట్టవద్దంటే మానేసింది. కిశోర్ కోసం నాన్ వెజిటేరియన్ వం డటమే కాదు. తినడం కూడా నేర్చుకుంది. ఎంత అలసిపోయివున్నా కోరికతో అతను చెంత చేరితే ఏనాడూ కాదనలేదు. వీలయినప్పుడల్లా కిశోర్ కోసం స్ట్రాబరీ పర్కు చేసిపెట్టింది. రిఫరెన్స్ కార్డులు రాసింది. ఇంకా ఏం చేస్తే వీళ్లు బయటకి ఎగబడకుండా వుంటారు?

అసలు ఈ మగవాళ్లనైజమే ఇంతేమో! అవును మరి! నిగ్రహంగా, నిష్కళంకంగా ప్రవర్తించాల్సిన అవసరం వీళ్లకేముంది? మగవాళ్లు ఏం చేసినా చివరికి ఫలితం అనుభవించేది ఆడదేగా!

ఆలోచనతో వేడెక్కి పోతున్న మాధవి కణతలపై గౌరి చెయ్యి పడింది. కళ్లువిప్పి గౌరి వంక చూసింది మాధవి.

"ఎట్టాగుందమ్మా?!"

గౌరి కళ్లలో రెపరెపలాడుతున్న ఆ బాధని ఇన్నాళ్లు తనెలా గుర్తించలేకపోయిందీ!

'ఇలా కూర్చో గౌరీ' బెడ్‌కి ఆనుకుని నేలపై కూలబడింది గౌరి.

"గౌరీ అయ్యగారు బలవంతం చేసినప్పుడు నువ్వు అరచి గోల ఎందుకు చెయ్యలేదు? పక్కింట్లో ఎప్పుడూ ఎవరో ఒకళ్లుంటారు కదా?

"అమ్మా" గౌరి కళ్లలో ఆశ్చర్యం భయం!

"నేనంతా విన్నానమ్మ గౌరీ! చెప్పు"


"బలవంతం సెయ్యలేదమ్మా!"

"మరి?"

"ఎదవముండనమ్మా! ఆనాడు మీరు సెప్పినట్టు ఇనుకుంటే నాకీ తిప్పలుండకపోను. నోరు కట్టలేక దొరికినప్పుడల్లా పైసలు తీసుకొని ఆషాపులో కెళ్లి ఏదైనా కొనుక్కుతినేదాన్ని. ఓ. పారి అది అయ్య కళ్లబడింది. నేనొప్పుకోపోతే మీతో సెప్తానని బెదిరించినాడు అమ్మా! మీరు బయటికి ఎళ్లగొడితే వూళ్లోకెళ్తే అందరూ మొహాన వూస్తారు. ఇంకేటీ గతుండదని ఒప్పేసుకున్నాను అమ్మా! ఒక్క మాట. అయ్య కడుపు తీయించుకోమంటుండు. మా వూళ్లో ఇలాగే ఇద్దరు ముగ్గురు కడుపు తీసుకోబోయి గోరంగా సచ్చిపోనారు. నాకది గ్యాపకమొచ్చి బయమవుతున్నాదమ్మా! ఎంత గతిలేనోల్లకైన పేనం మీద తీపి పోదేటో!

మాధవి ఆలోచిస్తూ వుండిపోయింది. నిద్రపోతున్న

నిజం



పాపలేచి ఏడవటం మొదలెట్టింది. పాప నెత్తుకోవటాన్కి గౌరి లేచింది.

"గౌరీ! నువ్వేం భయపడకు అయ్యగారితో మాత్రం ఏం చెప్పకు"

* * *

ముగ్గురికీ రోజులు అతి మెల్లగా గడుస్తున్నాయి. గౌరి తను చెప్పిన ప్లాన్ అమలుపరచకుండా ఎందుకు మౌనంగా వుండిపోయిందీ అర్థంకాక కిశోర్ టెన్షన్ రోజురోజుకీ పెరిగిపోతోంది. వీళ్లిద్దరి మధ్యా ఏం గొడవలొస్తాయో, తననేం చెయ్యదల్చుకున్నారో అర్థంకాక గౌరి కొట్టుకుంటోంది. సుతిమెత్తని మాధవి మనసుకి కిశోర్ చేసిన పని సుత్తిదెబ్బలా తగిలింది. ఆ బాధని భరించి న్యాయమైన నిర్ణయం తీసుకునే శక్తికోసం పెనుగులాడుతోంది మాధవి.

* * *

సాయంత్రం ఐదుగంటలవుతోంది. మాధవి ఇంటిముందు పూలమొక్కల మధ్య కూర్చుని పరధ్యానంగా సూర్యాస్తమయాన్ని తిలకిస్తోంది. పాప ఆనందంగా మట్టిలో ఆడుకుంటోంది.

కిశోర్ రాకని గమనించనే లేదు. మాధవి అతను పలకరించేవరకు "అప్పుడే వచ్చేశావేం మధూ?"

"పని చెయ్యాలన్పించలేదు. హాఫ్‌డే లీవు తీసుకుని వచ్చేశాను. గౌరీ ఇంకో కుర్చీ తీసుకురా!"

"ఒంట్లో బాగాలేదా?" పరీక్షగా చూశాడు. ఈ మధ్య ఉదాసీనంగా వుంటున్నావు మధూ! చిక్కినట్లు కూడా అన్పిస్తున్నావు"

"ఈ కామెంట్ చెయ్యడాన్కి మీకు ఇవాల్టికి తీరిక దొరికిందా? మీరు కూడా ఈ మధ్య చాలా అన్యమనస్కంగా వుంటున్నారు. ఏదో ప్రాబ్లెమ్స్‌తో సతమతమవుతున్నట్లు"

"నీకు తెలియని సమస్యలు నాకేముంటాయి మధూ. నాపని సరిగా సాగటం లేదు. అంతే"

"గౌరీ! టీ తీసుకురా! నాబాగ్‌లో ఒక పెద్ద కవరుంది. అది కూడా తీసుకురా!" కుర్చీ తెచ్చిన గౌరితోచెప్పింది.

టీ తాగేక అడిగాడు 'ఏమిటా కవరూ?"

"మీకు చూపించాలనే తెప్పించాను. చూడండి?" కవరు లోంచి కాగితాలు తీసి అతనికిచ్చింది.

కాజువల్‌గా అందుకుని చూసిన కిశోర్‌కి కుర్చీకింద బాంబ్ పేలినట్టయింది. అవి విడాకుల కాగితాలు. మాధవి సంతకం వుంది. కిశోరే సంతకం చెయ్యాలి.

"మధూ! నీకేమయినా పిచ్చిపట్టిందా? ఇప్పుడేమయిందింత హఠాత్తుగా?"

మాధవి రెప్పలార్చకుండా రెండు నిమిషాలు అతని కళ్లల్లోకి చూసింది. ఆ చూపుతోనే కిశోర్‌కి అంతా అర్థమయిపోయింది. గొణుగుతున్నట్టు అడిగాడు. "గౌరి నీకు చెప్పేసిందా?"

"లేదు"

"మరి?... ఓ నీకు యాక్సిడెంట్ అయిన రోజు..."

మాధవి అవునన్నట్టు తల వూపింది.

"మధూ! ఇదే నీ నిర్ణయమా! మార్చుకోలేవా?"

"ఇంతేకాదు కాగితాలు చెప్తుంది ఇంకోటుంది. మనం విడిపోగానే మీరు గౌరిని గుడిలో పెద్దల సమక్షంలో పెళ్లిచేసుకోబోతున్నారు"

"మాధవీ!"

ఆడుకుంటున్న పాప ఉలిక్కిపడిచూసింది. కిటికీలోంచి గౌరి కళ్లు భయంగా ఇద్దరి వైపు చూశాయి.

"దయచేసి అరవకండి. ఈ విషయానికి అవసరమయిన దానికన్న ఎక్కువ పబ్లిసిటీ ఇవ్వడం మీకేమోకాని నాకిష్టం లేదు"

"మధూ! నావల్ల పొరపాటే జరిగింది ఒప్పుకుంటాను. దానికి ఇంత పెద్ద శిక్షా?"

"ఇది శిక్ష అనుకుంటే నేను విధించిందేమీ కాదు. మీకు మీరే విధించుకున్నారు. అయినా శిక్షని ఎందుకంటున్నారు? పొరపాటు చేసినప్పుడు సరిదిద్దుకోవలసిన బాధ్యత మీకు లేదా?"

"ఇదొక్కటేనా సరిదిద్దుకునే విధానం?"

"మరి అబార్షన్ చేయించి చేతులు దులిపేసుకుంటే బాధ్యత వదిలిపోతుందనుకున్నారా? ఇప్పటివరకూ చేసింది చాలక శిశుహత్యకూడా చేద్దామనుకుంటున్నారన్నమాట. అందుకు మీ మనసొప్పింది సరే! గౌరి ఒప్పుకోకపోతే! ఒకవేళ మీరు బెదిరించి ఒప్పించినా, అబార్షన్ చేసేటప్పుడు గౌరికేమయినా అయితే?"

"ఏదో అవుతుందేమోననే ఇమాజినరీ ఫియర్స్‌తో నీజీవితం నువు నాశనం చేసుకుంటున్నావన్నమాట". అసలు రహస్యం కనుక్కున్నట్లుగా అన్నాడు కిశోర్.

మాధవి మండిపడింది. "నా జీవితం గురించి మీరేమీ బాధపడిపోకండి. అంత ప్రేమ, ఆప్యాయత నిజంగా మీకుంటే ఇలా చేసేవారే కాదు. మీరు కాకపోయినా గౌరవంగా బ్రతకగలననే ధైర్యం నమ్మకం నాకుంది. కానీ గౌరి! ఒంటరిగా బయటి ప్రపంచంలోకెళ్తే ఈ తోడేళ్లు... తల్చుకోవటానికే భయంగా వుంది. శ్రీరామచంద్రుడని మా అమ్మ పొగిడే మీరే ఇలా చేస్తే... నాస్వార్థం కోసం గౌరి కన్యాయం చేసి బ్రతికిన్నాళ్లు గిల్టీగా ఫీలవుతూ రోజులు గడిపెయ్యలేను.

బ్రతిమాలుతున్నట్టుగా అన్నాడు కిశోర్! ఇందులో, అన్యాయమేముంది మధూ! ఈ రోజుల్లో అబార్షన్ అతి సులువుగా అయిపోతోంది. అయినా నేనేదో ముక్కుపచ్చలారని కన్నెపిల్లని చెరిచి బ్రతుకు నాశనం చేసినట్లు మాట్లాడుతున్నావ్. అసలు మనిషికి లేని బాధ నీకు పట్టుకుందేమిటి? అంత శీలానికి మానానికి ప్రాముఖ్యతనిచ్చే మనిషైతే అంత తేలిగ్గా లొంగిపోతుందేమిటి? ఇలాంటి వాళ్లకి ఎలాగోలాగ పొట్టగడవటం ముఖ్యం.

మాధవి ఆశ్చర్యంగా చూసింది కిశోర్ వంక! ఇన్నేళ్లూ తనెరిగిన తన భర్తేనా ఇతను? ఎంత సన్నిహితంగా జీవించినా మరో వ్యక్తిని అర్థం చేసుకోవటం ఎంత కష్టం! ఆ రోజు యాక్సిడెంటల్ గా తను వినకపోతే



### నటన

రాజకీయాల్లోకి మారిన సినీనటుడ్ని ఇంటర్‌వ్యూ చేస్తున్నాడు పత్రికావిలేఖరి.

"మీరు రాజకీయాల్లోకి చేరాక బొత్తిగా నటించడం మానేసారెందుకు?" అడిగాడు విలేఖరి.

"లేదే! నటిస్తూనే వున్నాను" తడుముకోకుండా జవాబిచ్చాడు నాయకుడు.

—శ్రీధర శ్రీరామకృష్ణ (హుబ్లి)

గుడ్‌బై

*శోభ*





## నోము

"భర్త సుఖంగా వుండాలంటే భార్య ఏ నోము నోయాలి స్వామి" స్వామి చిదానందాన్ని అడిగింది తాయారు.

"మూగనోము" జవాబిచ్చాడు స్వామి చిదానందం.

పి.రమేష్ బాబు (హైదరాబాద్)

జీవితకాలమంతా భ్రమలోనే గడిపేసేదేమో! ఈ అయిదేళ్లలోనూ తనకి తెలియకుండా ఇలాంటివి ఇంకెన్ని జరిగాయో? ఆ భ్రమ భ్రమగానే వుండిపోతే ఎంత బాగుండేది! అందుకే అంటారు. "అజ్ఞానమే ఆనందం" అని Ignorance is bliss ఇగ్నోరెన్స్ ఈజ్ బ్లిస్ తెలిసిన దగ్గర్నుంచే స్వార్థానికి సంస్కారానికి సంఘర్షణ. ఏం తెలియకపోతే సంఘర్షణ సంతాపం రెండూ వుండవు. ఛీ!ఛీ! ఇదేమిటింత సంకుచితంగా ఆలోచిస్తోంది తను!, ఆలోచనల్లోంచి తేరుకుని కిశోర్‌ని వాడిగా అడిగింది.

"మీరన్నట్లు గౌరికి మానాభిమానాలు లేవనుకుందాం! ఒక చిన్న ఎక్స్పెరిమెంట్! మీకు సిటీలో రెడ్ లైట్ ఏరియాస్ చాలా తెలిసే వుండాలి. అక్కడ ఎవళ్ల దగ్గరికైనా వెళ్లి "నీకు ఎలాగా శీలం లేదు కదా! నన్నొకసారి ఫ్రీగా ఎంటరటెయిన్ చెయ్యి అని అడిగిచూడండి ఏమవుతుందో"

ఛీ! ఎంత క్రూడ్‌గా మాట్లాడుతున్నావు!

"పోనీండి మాటలు క్రూడ్‌గా వున్నా నా మనస్సు క్రూడ్‌గాలేదు. అదే సంతోషం నాకు. నా ప్రశ్నకి జవాబివ్వలేదు మీరు!"

"అయితే ఏమంటావు? గోరంతలు కొండంతలుగా చేసుకుని నిన్ను నువు హింసించుకుని నా ప్రాణాలు తీస్తున్నావు. తప్పులు చెయ్యటం. మానవసహజమని తెలిసికూడా ఇంత చిన్న తప్పుకి నాజీవిత కాలాన్నంతా పరిహారంగా చెల్లించమనటానికి నీకునోరెలా వచ్చింది."

"ఎలా వచ్చిందో చెప్పమంటారా? చదువూ సంస్కారం వుండీ, నిస్సహాయురాలైన ఆడదాన్ని కోల్డ్ బ్లడెడ్‌గా ఎక్స్‌ప్లాయిట్ చేసినందుకు. చేసిందంతా చేసి గౌరి తరపునుంచి ఎముకలు విరగ్గొట్టే వాళ్లెవరూ లేరు కనుక బాధ్యతారహితంగా చేతులు దులిపేసుకోమాస్తున్నందుకు పంచభక్షపరమాన్నాలు విందుచేస్తే పక్కనే చద్దికూడు కూడా ఫ్రీగా వస్తోందికదా రుచిచూద్దాం అనుకొనే మీ దురాశకి! నేను అనే పదానికి అర్థం మరచి మీరే నాజీవనశోభగా బ్రతుకుతున్న నాకు మీరు చేసిన నమ్మక ద్రోహానికి. ఇంకా ఏం చెప్పాలి."

"మాధవీ! నేను ఎంత చెప్పినా వినకుండా ఆవేశంతో పట్టుదలకి పోతున్నావు. నీదృక్పథాన్ని నేను మార్చలేను. నాతో జీవించలేననుకుని వెళ్లిపోతానంటే నీ ఇష్టం. కాని ఒకసారి తెంచుకుని వెళ్లాక నా బ్రతుకుని శాసించే అధికారం నీకు లేదు" గౌరితో జీవితం వికృతమైన రంగుల కలయికలా కళ్లముందు కదలాడుతుంటే స్థిరంగా అన్నాడు కిశోర్!

"నేనేమైపోయినా గౌరికి న్యాయం జరగాలనే నేనీ నిర్ణయం తీసుకున్నది. మీ ఇష్టానికి మిమ్మల్ని వదిలేసి వెళ్లిపోతే ఈ నిర్ణయానికి అర్థమే లేదు. మీ కిలాంటి ఉద్దేశ్యాలుంటే, గౌరికి ఆమ్నియోసెంటాసిస్ చేయించి ఆ బిడ్డకి తండ్రి మీరేనని కోర్టులో రుజువు చేసి మరీ పెళ్లి చేయిస్తాను. ఆ ముచ్చట కూడా కావాలంటే మీ ఇష్టం."

కిశోర్ అవాక్కైపోయాడు. అతను మాటలకోసం వెతుక్కుటుండగానే మాధవి ప్రాణస్నేహితురాలు విజయ వచ్చింది. నవ్వు ముఖానికి పులుముకుని విజయ నాహ్వానించింది మాధవి.

"హల్లో! విజయా! రా! ఏమిటి కబుర్లు?"

"ఇల్లు చూడమన్నావు కదా!" బాలానందం అని బేబీ కేర్ సెంటరుంది తెలుసా నీకు? అక్కడికి దగ్గర్లో ఒక చిన్న ఇల్లువుంది మధూ! వంటగది బెడ్‌రూమ్ చిన్న వరండా! అద్దె 250 రూ.లు. నీ ఆఫీసుకి కొంచెం దూరమనుకో! కాని పాపని ప్రొద్దున్న వదిలెయ్యటానికి, సాయంత్రం తీసుకోవటాన్కి తేలిక. నువు చూద్దామంటే చెప్పు! రేపో ఎల్లుండో వెళ్లి చూద్దాం!

"ఇప్పుడే వెళ్లి చూద్దాం పద!" మాధవి లేచింది. *